# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 5.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 150 ‖ వెల (Price) రూ.6.50

నాగుల చవితి

మంగళవారం, సూర్యోదయం: 6-16, సూర్యాస్తమయం: 5-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 12-18 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ ఉదయం 9-45 వరకు, తదుపరి మూల. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 2-50 నుంచి సాయంత్రం 4-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-34 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-44 నుంచి రాత్రి 11-34 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-16 నుంచి తెల్లవారుజామున 5-57 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




సిద్ధరామయ్యకు
## సమన్లు
ముడా స్కామ్‌లో జారీ చేసిన లోకాయుక్త
బుధవారం విచారణకు రావాలని ఆదేశం
హాజరవుతానన్న కర్ణాటక ముఖ్యమంత్రి
› 7



6 లక్షల కోట్ల సంపద ఆవిరి
ఒక్కరోజులోనే కుప్పకూలిన మార్కెట్లు / పడిపోయిన సూచీలు
ఆల్‌టైం కనిష్ఠానికి
## రూపాయి
డాలర్‌తో పోల్చితే 84.11 స్థాయికి దిగజారిన విలువ
› 8



అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో మాజీ సర్పంచులతో కలిసి ఆందోళనకు దిగిన శాసన మండలిలో బీఆర్‌ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంజయ్, బీఆర్‌ఎస్ నేతలు పద్మా దేవేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మేడె రాజీవ్‌సాగర్, గజ్జల నగేశ్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

# మాజీ సర్పంచ్‌లపై దమనకాండ

- పెండింగ్ బిల్లులకోసం సర్కార్‌పై మాజీ సర్పంచ్‌ల పోరుబాట
- అడుగడుగునా అడ్డుకున్న ప్రభుత్వం.. ఎక్కడికక్కడ అరెస్టులు
- చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా అడ్డగింత.. తీవ్ర నిర్బంధం
- సీఎం ఇంటి ముట్టడికి బయల్దేరిన జేఏసీ నాయకుల అరెస్ట్
- ఆందోళనకు అండగా నిలిచిన హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ నేతలు
- మాజీ సర్పంచ్‌లతో కలిసి పోలీస్‌స్టేషన్‌లోనే బైఠాయింపు
- పెండింగ్ బిల్లులడిగితే టెర్రరిస్టుల్లా చూస్తారా?.. హరీశ్ ఫైర్

(నమస్తే తెలంగాణ, న్యూస్ నెట్‌వర్క్): పెండింగ్ బిల్లుల కోసం పోరుబాట పట్టిన మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులపై ప్రభుత్వం కక్షగట్టింది. శాంతియుత నిరసనలకు సిద్ధమైన వారిని ఎక్కడికక్కడ నిర్బంధించింది. సోమవారం తెలవారుజాము నుంచే రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల నిర్బంధకాండ మొదలైంది. ప్రధానంగా బీఆర్‌ఎస్‌కు చెందిన చాలా మంది మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులను నిద్ర లేవక ముందే అదుపులోకి తీసుకున్నారు. పొలానికి వెళ్లిన వారిని, మార్నింగ్ వాక్‌కు వెళ్లిన వారిని జీపుల్లో ఎత్తుకొచ్చి ఠాణాల్లో కూర్చోబెట్టారు. లుంగీలు, నైట్ ప్యాంట్‌ల మీద ఉన్నారని కూడా చూడకుండా అక్రమంగా నిర్బంధించారు. బహిర్భూమికి వెళ్లనీయకుండా, మార్నింగ్ వాకింగ్ చేస్తుంటే అడ్డు తగిలి మరీ అదుపులోకి తీసుకున్నారు. చాలా మందిని పోలీస్ స్టేషన్‌లకు తరలించగా మరికొంత మందిని గృహ నిర్బంధంలో ఉంచారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 130 మంది మాజీ సర్పంచులను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి పోలీసు స్టేషన్లలో నిర్బంధించారు. మాజీ సర్పంచుల అరెస్టులతో హైదరాబాద్ మహానగరం ఆందోళనకరంగా మారింది. తెలంగాణ సర్పంచుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చలో హైదరాబాద్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులు నగరానికి చేరుకున్నారు. చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తే బంజారాహిల్స్‌లో బస చేసిన తెలంగాణ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను ముందస్తు సమాచారంతో అరెస్ట్ చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఖర్చుచేసిన › 2వ పేజీలో

## నేడు ఆటోడ్రైవర్ల మహా ధర్నా
- అనేక ఆంక్షలతో అనుమతించిన పోలీసులు
- 200 మంది మించకుండా చూడాలని మెలిక
- సమస్యలపై గొంతెత్తుతాం: బీఆర్‌టీయూ › 10



## ఆర్టీసీ జేఏసీ పోరుబాట
- హామీల అమలుపై నిరసన కార్యక్రమాలకు పిలుపు › 10
- నేడు కలెక్టర్లకు వినతి పత్రాలు



# నిరుడు 15 లక్షల టన్నులు నేడు 18 వేలే!

గత సర్కార్ కొన్న వడ్లతో పోల్చి చూస్తే ఈ సీజన్లో కొన్నది 1.2%

- ధాన్యం కొనుగోలులో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం
- నవంబర్ రెండోవారానికల్లా వడ్లు కొన్న బీఆర్‌ఎస్ సర్కార్
- ఊరూరా కేంద్రాలతో 15 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- కాంగ్రెస్ ప్రభుత్వం కొన్నది 18 వేల టన్నుల ధాన్యమే
- లెక్కలు చెప్తున్న వాస్తవాలు.. కేంద్రాల్లో రైతుల పడిగాపులు
- నేటికీ పరిష్కారం కాని మిల్లర్లు- సర్కారు పంచాయితీ
- నెల రోజులు గడుస్తున్నా.. ముందుకు సాగని కొనుగోళ్లు
- ఇలా అయితే 80 లక్షల టన్నులు కొనుగోలు చేసేదెప్పుడు?

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. గత వానకాలం సీజన్‌తో పోల్చితే, ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు భారీగా తగ్గడమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. నిరుడు బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో ఇదే సమయానికి భారీ మొత్తంలో ధాన్యం కొనుగోళ్లు చేయగా, ప్రస్తుతం నత్తనడకన సాగుతున్నాయి. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడి ధాన్యం అక్కడే పేరుకుపోయింది. వాటిని విక్రయించేందుకు రైతులు పడిగాపులు కాస్తున్నారు. అనేకచోట్ల పేరుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ కాంటాలు పెట్టేవారు కానీ, కొనుగోలు చేసే దిక్కు కాని లేకుండాపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుడు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం నవంబర్ రెండో వారం నాటికి రైతుల నుంచి సుమారు 15 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటివరకు 18 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. సాక్షాత్తు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇదే సమయంలో రెండున్నర లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయగా, కాంగ్రెస్ సర్కారు 2,546 మంది నుంచి › 5వ పేజీలో



### కాంగ్రెసోళ్లు వచ్చి ముంచిండ్రు
కేసీఆర్ సార్ ఉన్నప్పుడే బాగుండేదయ్యా.. అన్ని పథకాలు టైముకు వస్తుండె. కాంగ్రెసోళ్లు పంట పెట్టుబడి పైసలివ్వలేదు. ఇప్పుడు కూడా ఇయ్యమంటున్నరు. ఈ సారి ఇంత వానలు కురవకపోతే నిండా మునిగేటోళ్లం. ఈ సర్కారు రైతులకు ఒరగబెట్టింది ఏమీలేదు. కేసీఆర్ సారే మళ్లీ రావాలి.

*నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో మహిళా రైతులు*

## ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేకాధికారులు
- ఉమ్మడి జిల్లాల వారీగా నియామకం
- క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం › 5

## రైతు ఆత్మహత్య



- దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక బలవన్మరణం › 5
- హనుమకొండ జిల్లాలో ఘటన

# క్షమాపణ చెప్పాకే రావాలి.. రాహుల్!

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం.. ఏడాదిలో వందేండ్ల విధ్వంసం: కేటీఆర్

- ఆరు గ్యారెంటీలని ప్రజల గొంతుకోశారు
- పిలిస్తే పలుకుతానని పారిపోయిందెవరు?
- ఇన్నాళ్లు ఎక్కడ దాక్కున్నారు రాహుల్?
- రైతులు, నిరుద్యోగులు, పోలీసులు, చేనేత కార్మికులు,ఆటోడ్రైవర్లు అందరూ బాధితులే
- మూసీ, హైడ్రా పేరిట ప్రజలను వంచించారు
- దమ్ముంటే వచ్చి ఆ బాధితులను కలవండి
- అశోక్‌నగర్ నిరుద్యోగులను పలకరించండి
- ప్రజల్ని హింసించే పులకేశిగా రేవంత్‌రెడ్డి
- ఆయన వసూళ్లు తెలిసినా ఢిల్లీ నేతల మౌనం
- నేడు తెలంగాణకు రానున్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ



*కేటీఆర్ లేఖ పూర్తి పాఠం వేదిక పేజీలో...*

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలోనే రాష్ట్రం వందేండ్ల విధ్వంసానికి గురైందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. రాష్ట్రంలో చేపడుతున్న కులగణన అంశంపై మంగళవారం సాయంత్రం కులసంఘాలతో నిర్వహించనున్న సమావేశంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ హైదరాబాద్ వస్తున్న నేపథ్యంలో కేటీఆర్ ఆయనకు బహిరంగ లేఖ రాశారు. 'రాహుల్‌గాంధీ.. పచ్చగా ఉన్న తెలంగాణ.. మీ ఏడాది పాలనలో ఏవిధంగా వందేండ్ల విధ్వంసానికి గురైందో.. మీ రాక సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'తెలంగాణలో ఏ పిల్లాడికి ఏ కష్టమొచ్చినా సరే.. ఇలా పిలుస్తే అలా వస్తాను' అని చెప్పి, తీరా గద్దెనెక్కిన తర్వాత ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. రైతులు, నిరుద్యోగులు, › 3వ పేజీలో

## రాహుల్.. అశోక్‌నగర్‌కు రా!
- ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలేమాయె?
- మా ఆక్రందనలు వినిపించడం లేదా ?
- నిలదీస్తున్న నిరుద్యోగులు › 3

### మూసీపై రేవంత్ పాదయాత్ర
# నగరంలో కాదు నల్లగొండలో!
- బాధితులు ఇక్కడ... మరి, పాదయాత్ర ఎక్కడ?
- సిటీలో ప్రజాగ్రహం తప్పదని గ్రహించిన సీఎం
- మూసీ చివరి పల్లెల్లో యాత్రకు నిర్ణయం › 8
- 8న భువనగిరి జిల్లాలో 6 కి.మీ. కాలినడక
- ఇండ్లు కూల్చిన చోటే యాత్రకు విపక్షం సవాల్
- పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని విమర్శలు

# ఆదాయం పెంచుడెట్లా?
- ఆదాయ మార్గాలపై సర్కారు మల్లగుల్లాలు
- వనరుల సమీకరణకు ఉన్నతస్థాయి కమిటీ
- రామకృష్ణారావు అధ్యక్షతన నలుగురితో ఏర్పాటు
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో నిర్ణయం



కే రామకృష్ణారావు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : ప్రజలపై భారం మోపకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. జాయింట్ వెంచర్ల(పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం)లో వివాదాల పరిష్కారానికి నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని, స్పెషల్ చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రటరీలతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. సోమవారం › 5వ పేజీలో



## నేటి నుంచి టెట్ దరఖాస్తులు › 5
- ఈ నెల 20 వరకు అవకాశం
- జనవరి 1 - 20 మధ్య పరీక్షలు








### ప్రైవేటు ల్యాండ్‌పూలింగ్‌తో రైతులకు మొదటికే మోసం

# 'అసైన్డ్'ను అమ్ముకుంటే అసలుకే ఎసరు!

- చట్టప్రకారం అసైన్డ్ భూముల క్రయ విక్రయాలు నిషేధం
- ఉల్లంఘిస్తే భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకునే హక్కు
- సర్కారు పూలింగ్‌తో అన్ని హక్కులున్న ప్లాట్లు సొంతం
- అసైన్డ్ భూములపై స్పష్టం చేస్తున్న రెవెన్యూ నిపుణులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : భూమిలేని నిరుపేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చేది అసైన్డ్ భూమి. ఇందులో వ్యవసాయం చేసుకొని ఆ కుటుంబం జీవనం సాగించేందుకు అన్ని విధాల హక్కులు ఉంటాయి. అనుభవించి ఫలాలు పొందడం తప్ప వాటిని విక్రయించే అధికారం సదరు రైతుకు ఉండదని రెవెన్యూలోని అసైన్డ్ చట్టం స్పష్టంచేస్తున్నది. దీన్ని ఉల్లంఘిస్తే అసలుకే మోసం వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం తమ అసైన్డ్ భూములను ఇతరులకు అప్పగిస్తే.. దాన్ని సాకుగా చూపి పీవోటీ కింద నేరుగా స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. మరోవైపు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఆ భూములను అభివృద్ధి చేస్తే ఆ మేరకు వచ్చే వాటాపై సదరు రైతులకు సంపూర్ణ హక్కు › 6వ పేజీలో

## పోలీసుల హైరానా!
- ఒకే నంబరుపై రెండు ఎఫ్ఐఆర్‌ల గుట్టురట్టు › 6
- తొలి ఎఫ్ఐఆర్ 'నమస్తే'కు ఎలా చేరిందని ఆరా
- 'నమస్తే తెలంగాణ' విలేకరులపై పోలీసుల నిఘా


## మీడియాను వేధిస్తే ఊర్కోం
- అక్రమ కేసులతో పత్రికా స్వేచ్ఛను హరించలేరు
- 'నమస్తే తెలంగాణ'పై కేసును ఖండిస్తున్నాం › 6
- టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ
- గొంతునొక్కడం మంచిదికాదు: విష్ణువర్ధన్‌రెడ్డి
- నిజాలు రాస్తే కేసులు పెడ్తరా?: సబితా ఇంద్రారెడ్డి



### సెక్రటేరియట్‌కు రాని సీఎం
# ఇంటి నుంచే పాలన
- ఇంట్లోనే అధికారిక సమీక్షలు, పార్టీ చర్చలు
- ఎవరు కలవాలన్నా జూబ్లీహిల్స్‌కు వెళ్లాల్సిందే
- ఆహ్వానాలు, విరాళాలు ఇవ్వాలన్నా అక్కడికే
- విస్మయం వ్యక్తంచేస్తున్న సచివాలయ వర్గాలు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్ రెడ్డి పాలన మొత్తం ఇంటి నుంచే నడిపిస్తున్నారు. కొన్ని వారాలుగా ముఖ్యమైన అధికారిక సమీక్షలు, కీలక అంశాలపై పార్టీ ముఖ్యనేతలతో చర్చలన్నీ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలోనే నిర్వహిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నేతలు, వ్యాపారవేత్తలు, అధికారులు.. ఇలా సీఎంను ఎవరు కలువాలన్నా జూబ్లీహిల్స్‌కు › 8వ పేజీలో

# డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌గా వెంకటేశ్వర రావు
- విశ్రాంత ఐఏఎస్‌ను నియమించిన సర్కారు
- కార్యదర్శిగా ఐఎఫ్‌ఎస్ అధికారి సైదులు
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం
- నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచన



బీ వెంకటేశ్వరరావు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసని వెంకటేశ్వర రావును నియమించగా, కార్యదర్శిగా ఐఎఫ్‌ఎస్ అధికారి సైదులు వ్యవహరించనున్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు కమిషన్‌ను ఏర్పాటు చేశామని, నెల రోజుల్లోగా కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని పేర్కొన్నారు. 2021లో అప్పటి ప్రభుత్వం నియమించిన బీసీ కమిషన్ సేకరించిన ఆధారాలు, సమాచారాన్ని పరిశీలించవచ్చని తెలిపారు. అవసరమైతే ప్రభుత్వ విభాగాల › 3వ పేజీలో